క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: మల్కాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మేయింటనెన్స్ ఉన్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని మల్కాపూర్, తడగొండ, అనంతపల్లి, కొడిమ్యాల మండలం నల్లగొండ, తిప్పాయిపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ జి.ప్రశాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా బండారి మహేష్



వీర్నపల్లి: మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షుడు గునుగుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేవైఎం మండల అధ్యక్షుడిగా బండారి మహేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ తిరుపతి, పోతారం నరేష్, దిశ కమిటీ మెంబర్ బట్టు పీర్య, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మాలోత్ ప్రకాష్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి భూక్య రమేష్, బానోత్ శ్రీనివాస్, లింబాద్రి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



కార్యవర్గ సభ్యులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగపెల్లి చంద్రశేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా వంకాయల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కూనవేణి పర్శరామ్, గౌరవ అధ్యక్షుడిగా దేవుని నర్సయ్య, తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలోని దుర్గమ్మ నూతన ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ గోగూరి శ్రీనివాస్‌రెడ్డి తనవంతుగా రూ.40 వేల విరాళం అందజేశారు. మాజీ ఎంపీటీసీ లింగం, బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారుల ప్రతిభ



సర్టిఫికెట్లతో సిరిసిల్ల చిన్నారులు

సిరిసిల్లటౌన్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముచ్చింతల్‌లో జరిగిన తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమంలో సిరిసిల్ల బాల కళాకారులు ప్రతిభ చాటారు. స్థానిక లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకుడు నక్క అశోక్ ఆధ్వర్యంలో చిన్నారి కళాకారులు అశ్రిత, దివ్య, శ్రీయ, సహస్రనందన్, శ్రీసాన్వీ పాల్గొనగా.. నిర్వాహకులు ప్రశంసాపత్రాలను అందించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మేనేజర్ విష్ణుకుమార్

కోనరావుపేట: కనగర్తిలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో తక్కువ వడ్డీకే బంగారంపై రుణాలను అందిస్తున్నామని మేనేజర్ విష్ణుకుమార్ తెలిపారు. బ్యాంకులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అన్ని రకాల బంగారు ఆభరణాలపై ఇచ్చే రుణాలకు కేవలం రూ.0.72పైసలు మాత్రమే ఉంటుందన్నారు. రూ.3లక్షల వరకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జి కూడా ఉండదన్నారు. రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, సిబ్బంది ఉన్నారు.

జై భవాని.. జైజై భవాని



రాచర్లబొప్పాపూర్‌లో కుంకుమ పూజలు



సిరిసిల్లటౌన్: మార్కండేయ వీధిలో కుంకుమ పూజలు



తంగళ్లపల్లి(సిరిసిల్ల): కుంకుమ పూజలు చేస్తున్న ఎంపీపీ మానస

సిరిసిల్లఅర్బన్/ముస్తాబాద్/తంగళ్లపల్లి(సిరిసిల్ల)/ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి: లోకపావని దుర్గామాతను భక్తులు భక్తితో కొలుస్తున్నారు. నమోస్తు మాతా.. శరణుశరణు అంటూ పూజలు చేస్తున్నారు. సిరిసిల్లలోని మార్కండేయ వీధి, పెద్దూరులోని అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమార్చనలు, ఓడిబియ్యం కార్యక్రమాలు నిర్వహించారు. వెంకంపేట అంబాభవాని మంటపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ–చక్రపాణి దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు మహాన్నదానం నిర్వహించారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్, పోతుగల్, గూడెం, కొండాపూర్, ముస్తాబాద్ గ్రామాల్లో అన్నదానం చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఎంపీపీ పడిగెల మానస పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, మండల సర్పంచుల ఫోరం చైర్మన్ కొండపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లందుల గీతాంజలి తదితరులు పాల్గొన్నారు. మండలకేంద్రమైన బోయినపల్లి రామాలయంతో పాటు తడగొండ, వెంకట్రావుపల్లి, విలాసాగర్ గ్రామాల్లో పూజలు చేశారు. తడగొండలో చండీహోమం నిర్వహించారు.



ముస్తాబాద్: గూడెంలో భక్తుల పూజలు



తడగొండలో చండీ హోమం

అంబరం.. బతుకమ్మ సంబరం



తిప్పాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మాన్వాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్లఅర్బన్: వేడుకల్లో పాల్గొన్న బెటాలియన్ మహిళ ఉద్యోగులు తదితరులు

వేములవాడఅర్బన్: రామ రామ రామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమమ.. చిత్తూ చిత్తూల బొమ్మ ఇలా బతుకమ్మ పాటలతో మహిళలు, యువతులు, చిన్నారులు సందడి చేశారు. బతుకమ్మను అందంగా పేర్చి దాని చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలు జరుపుకున్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్, వేములవాడ మండలం శాభాష్‌పల్లి, అనుపురం, కొడుముంజ గ్రామాల్లోని మహిళలు శుక్రవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఏడు రోజుల్లో జరుపుకునే ఈ సద్దుల బతుకమ్మను ఆడపడుచులు తంగెడు, తీరొక్క పువ్వులతో పేర్చి ఆడిపాడారు.

సిరిసిల్ల కోర్టులో..

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా జడ్జి ప్రేమలత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, మహిళ న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సజ్జనం అనిల్‌కుమార్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుడ్ల కిషన్, సీనియర్ న్యాయవాదులు వసంతం, భాస్కర్, శ్రీనివాస్, నాగరాజుగౌడ్, వేణు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాన్వాడ, వరదవెల్లి గ్రామాల్లో..

బోయినపల్లి: మాన్వాడ, వరదవెల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఏడు రోజుల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారంగా గ్రామస్తులు పేర్కొన్నారు. వరదవెల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో సర్పంచ్ ఆరెపెల్లి లత, ఎంపీటీసీ ఈడుగు రాజేశ్వరి బతుకమ్మ ఆడారు.

వేములవాడ మండలంలో..

వేములవాడరూరల్: వట్టెంల, ఫాజుల్‌నగర్‌తో పాటు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ ఎంపీపీ జక్కుల కవిత, సర్పంచులు యామ సుమతి, నాగుల వేణు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో..

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్ నారాయణ, పార్థసారథి, శైలజ, మహిళ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఒమన్ దేశంలోని గాల సిటీలో బతుకమ్మ వేడుకల్లో ప్రవాసీ తెలంగాణవాసులు



వట్టెంలలో..



బతుకమ్మతో జెడ్పీటీసీ సభ్యుడు మ్యాకల రవి



బతుకమ్మ ఆడుతున్న జిల్లా జడ్జి ప్రేమలత

అధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకోవాలి

చందుర్తి(వేములవాడ): వ్యవసాయ రంగంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను రైతులు అందిపుచ్చుకోవాలని కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.కె.మదన్‌మోహన్‌రెడ్డి కోరారు. చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శన పాటు యాసంగి పంటల ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చాగోష్ఠి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డా.మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పంటల సాగులో అధిక దిగుబడులు వచ్చే విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. శాస్త్రవేత్త డా.శ్రావణి వంగడాలపై రైతులకు వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు భవశ్రీ, సతీశ్ హైడ్రోపోనిక్స్ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు తెలిపారు. శాస్త్రవేత్తలు ఉషారాణి, ప్రియదర్శిని, మధుకర్‌రావు, వ్యవసాయ విస్తీర్ణాధికారిణి రమ్య, దీపిక, రాజు, సందీప్, యోగేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ ప్రదర్శన చేస్తున్న జిలెల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు పూర్తి

వీర్నపల్లి: వీర్నపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లను చేస్తున్నట్లు సర్పంచ్ దినకర్ తెలిపారు. వెంకటరాయిని చెరువు ఆవరణలో ఆదివారం బతుకమ్మ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.



చదును చేయిస్తున్న సర్పంచ్ దినకర్

అందరికీ వారు అవసరమే..!

- పార్టీలకు అతీతంగా కళా ప్రదర్శన
- ఆకట్టుకుంటున్న కళాకారులు

వేములవాడరూరల్: ఎన్నికలు, పండుగల సమయంలో కళాకారులు లేనిది రాజకీయ నాయకులు ప్రచారాలకు వెళ్లరు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కళాకారులకు ఉపాధి దొరుకుతోంది. కళలను నమ్ముకున్న వారికి ప్రభుత్వం నుంచి కొంత సహాయం అందుతున్నప్పటికీ చాలామంది కళాకారులు ఎలాంటి ఉపాధి లేక ఇతర వృత్తులపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎన్నికల సమయంలోనే పలు రాజకీయ పార్టీల నాయకులు కళాకారులను గుర్తించి వారి ప్రచారంలో వీళ్ల కళా ప్రదర్శనను ఉపయోగించుకుంటున్నారు. దీంతో ఏ గ్రామానికి వెళ్లినా ముందుగా కళాకారుల డప్పుచప్పుళ్ల నృత్యాలతో ప్రారంభిస్తారు. ప్రజాప్రతినిధుల కంటే ముందుగా తరలివస్తున్న ప్రజలను ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు.



బీఆర్ఎస్ ప్రచారంలో కళాకారుల ప్రదర్శన

బీఆర్ఎస్‌లో చేరికలు

కోనరావుపేట: కొలనూర్ గ్రామానికి చెందిన బీరప్ప కురుమ సంఘ సభ్యులు సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, తాళ్లపెల్లి సతీష్, జలగం అరవింద్‌రావు, రఘు రాములుగౌడ్, బుర్ర పవన్, మామిండ్ల అంజయ్య, వీరవేణి మహేశ్ తదితరులున్నారు.

గత హామీలను నెరవేర్చాలి

కోనరావుపేట: అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గత హామీలను తుంగలో తొక్కి మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మభ్యపెడుతోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజి విమల అన్నారు. నిమ్మపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్మికుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు అనే ఆయుధం ద్వారా పని చేసే వారినే ఎన్నుకోవాలన్నారు.



నిమ్మపల్లిలో మాట్లాడుతున్న విమల

అధికారంలోకి రాగానే గ్యారంటీ పథకాల అమలు

గంభీరావుపేట(సిరిసిల్ల): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం ఖాయమని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గోరింటాలలో జిల్లా నాయకుడు కొమిరిశెట్టి తిరుపతి నేతృత్వంలో పలువురు పార్టీలో చేరారు. వారికి మహేందర్‌రెడ్డి కండువాలు కప్పి మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు విశ్వాసం కలిగిందని, పార్టీకి ఈ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. మండలాధ్యక్షుడు హమీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ కార్డులతో గెలుపు ఖాయం



వెంకటాపూర్‌లో గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులతో ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయమని మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. వెంకటాపూర్, అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. నాయకులు దేవానందం, బుచ్చిలింగం, శ్రీనివాస్, రాజునాయక్, బుచ్చాగౌడ్, నాగరాజు, రాములు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



సిరిసిల్లటౌన్: నిబంధనలు అతిక్రమించిన ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా రవాణ శాఖాధికారి కొండల్‌రావుకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. ఈనెల 17న సిరిసిల్లలో సీఎం సభను బీఆర్ఎస్ నిర్వహించగా.. నిబంధనలు అతిక్రమిస్తూ పలు విద్యాసంస్థల బస్సులు పంపించడాన్ని తప్పుబట్టారు. సామనపల్లి ప్రశాంత్, లోపలి రాజు తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం

ఎల్లారెడ్డిపేట: హరిదాస్‌నగర్‌కు చెందిన మానుక యోగరాజు ఇటీవల ఫలితాల్లో జైలు వార్డెన్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా.. శ్రీ కృష్ణయాదవ యూత్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. యూత్ నాయకులు చిర్రం నాగరాజు, బొల్లు గంగయ్య, పర్శరాములు, మినేష్, జలంధర్, సురేష్, రాజు, రవి, మధు, అనిల్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



యోగరాజును సన్మానిస్తున్న యూత్ సభ్యులు

రాహుల్ రోడ్ షోకు తరలిన నాయకులు



కోనరావుపేట: మేడిపల్లిలో నిర్వహించే రాహుల్ గాంధీ రోడ్ షోకు మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లారు.